క్లుప్తంగా

హరీశ్‌రావును కలిసిన నాయకులు



బచ్చన్నపేట: మండల కేంద్రంలో మంత్రి హరీష్ రావును బీఆర్ఎస్ నాయకులు కలిశారు. ఆదివారం ఓబుల్ కేశ్వాపూర్ గ్రామానికి చెందిన బీసీ సంక్షేమ శాఖ రాష్ట్ర కార్యదర్శి వెంకటేశం కుమారుడి పెళ్లి రిసెప్షన్‌కు హాజరవ్వడానికి వెళ్తున్న మంత్రిని మార్గ మధ్యలో నాయకులు కలిసి మాట్లాడి సన్మానించారు.

ఎస్సైని కలిసిన స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు



జఫర్‌గఢ్: జఫర్‌గఢ్ నూతన ఎస్సైగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన బి. శంకర్‌నాయక్‌ను ప్రజా వికాస స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇల్లందుల రాజేందర్, సంస్థ ప్రతినిధి ఇల్లందుల భాస్కర్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో ఎస్సైని సత్కరించారు. రాకేష్, సురేందర్‌బాబు తదితరులు ఉన్నారు.

ఇంకుడుగుంత ఏర్పాటు చేసుకోవాలి



బచ్చన్నపేట: ఇంట్లో వాడుకున్న నీరు బయటకు వెళ్లకుండా ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవాలి ఎంపీడీఓ రఘురామకృష్ణ అన్నారు. ఆదివారం పలు గ్రామాల్లో ఆయన పర్యటించి పలువురి ఇళ్ల ఎదుట ఇంకుడు గుంతల నిర్మాణానికి ముగ్గు పోశారు. అనంతరం ఆయన మాటాడారు. సర్పంచ్‌లు వడ్డెపల్లి మల్లారెడ్డి, నరెడ్ల బాల్‌రెడ్డి, సుశీల, పంచాయతీ కార్యదర్శులు అనిల్‌రాజ్, చక్రధర్, రేవతి, రాజశేఖర్, జీపీ సిబ్బంది ఉన్నారు.

ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే చర్యలు

దేవరుప్పుల: మండలంలోని వాగు పరివాహక ప్రాంతాల్లో ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు అనివార్యమని తహసీల్దార్ ఎడ్ల రవీందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీ రాత్రి మండల కేంద్రంలోని వాగు నుంచి రెండు టిప్పర్లతో తిర్మలగిరికి ఇసుక అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన సదరు యజమానికి రూ.20వేల జరిమానా విధించినట్టు తెలిపారు.

నివాళి



దేవరుప్పుల: మండలంలోని కామారెడ్డిగూడేనికి చెందిన సీపీఐ నాయకుడు, రైతు సంఘం జిల్లా నాయకుడు బిల్లా తిరుపతిరెడ్డి మాతృవియోగం పొందారు. ఆదివారం గ్రామంలో యశోదమ్మ మృతదేహానికి వామపక్ష భావజాల పార్టీలు, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల ప్రజాప్రతినిధులు నాయకులు వేర్వేరుగా వచ్చి పూలమాల వేసి ఘన నివాళులర్పించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. నాయకులు సింగారపు రమేష్, బత్తిని వెంకన్న, జీడి ఎల్లయ్య, బెజుగం ఎల్లయ్య, ఎడ్ల సోమనారాయణ, పెద్ది యాదగిరి, గండిపెల్లి యాకయ్య, అల్లం ప్రదీప్‌రెడ్డి, పెద్ది కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు.

రోడ్డు నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానా

దేవరుప్పుల: రోడ్డు నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనాదారులకు జరిమానాలు అనివార్యమని ఎస్సై మునావత్ రమేష్‌నాయక్ హెచ్చరించారు. ఆదివారం మండల కేంద్రంలోని జనగామ–సూర్యాపేట జాతీయ ప్రధాన రహదారిలో అనుమతిలేని పత్రాలు, నంబర్ ప్లేట్స్ తప్పుగా ఉన్న వాటిని గుర్తించి యజమానులకు జరిమానా విధించారు.

'రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభుదేవా పోటీ'

కాజీపేట: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం నుంచి తన తనయుడు ప్రభుదేవాను ప్రజల ఆశీస్సులతో ఎన్నికల బరిలో నిలపాలని భావిస్తున్నట్లు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రాజారపు ప్రతాప్ ప్రకటించారు. కాజీపేట 61వ డివిజన్ సిద్ధార్థనగర్ కాలనీలో రాజారపు ప్రతాప్ ఇంట్లో ఆదివారం రాత్రి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుదేవాను కార్యకర్తలకు పరిచయం చేసి దీవించాలని ప్రతాప్ కోరారు.

యథేచ్ఛగా మట్టి దందా

- కంచనపల్లిలో ఖాళీ అవుతున్న వరద కాల్వ కట్టలు
- అనుమతులు లేకుండా తరలింపు

రఘునాథపల్లి: మండలంలోని కంచనపల్లిలో మట్టి దందా యథేచ్ఛగా సాగుతుండటంతో వరద కాలువలపై ఉన్న కట్టలు ఖాళీ అవుతున్నాయి. స్టేషన్‌ఘన్‌పూర్ రిజర్వాయర్ నుంచి నవాబుపేట రిజర్వాయర్‌కు వెళ్లే కంచనపల్లి శివారులోని కెనాల్ ఇరువైపులా ఉన్న మట్టి కట్టలను కొందరు జేసీబీల యజమానులు దనార్జనే ధ్యేయంగా ఎలాంటి అనుమతులు లేకుండానే జోరుగా మట్టిని తరలిస్తూ దందా కొనసాగిస్తున్నారు. కొన్నాళ్లుగా కెనాల్ నుంచి మట్టి కట్టలు ఖాళీ అవుతున్నా ఎవరూ పట్టించు కోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. వెంచర్లు, మట్టి రోడ్లు, ఇళ్ల నిర్మాణానికి అవసరమైన బరంతి కోసం మట్టి అవసరం కావడంతో కెనాల్ కాల్వ కట్టల నుంచి మొరం తరలిస్తున్నారు. నిబంధనల ప్రకారం మట్టిని తరలించేందుకు దేవాదుల అధికారులు, రెవిన్యూశాఖ అనుమతి పొందాల్సి ఉంటుంది. పొక్లెయినర్ యజమానులు కొందరు రాజకీయ నాయకుల అండదండలతో ఇష్టారాజ్యంగా తవ్వకాలు కొనసాగిస్తున్నారు. ఈ విషయంపై దేవాదుల మేజర్ ఇరిగేషన్ అధికారులను వివరణ కోరగా స్పందించలేదు.



అనుమతులు లేకుండా కెనాల్ కట్టల మట్టిని తవ్వుతున్న పొక్లెయినర్



కంచనపల్లిలో ఖాళీ అవుతున్న కెనాల్ మట్టి కట్ట

భక్తిశ్రద్ధలతో కాటమయ్య పండుగ



కాటమయ్య పండుగలో తలపై జలబిందెతో ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

జఫర్‌గఢ్: మండలంలోని కూనూర్‌లో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అంత్యంత భక్తి శ్రద్ధలతో కాటమయ్య పండుగను నిర్వహించారు. కాగా, గౌడ కులస్తులు, మహిళలు డప్పుచప్పుళ్ల మధ్య నిర్వహించిన జలాభిషేకంలో ఎమ్మెల్యే రాజయ్య తలపై జలబిందె ఎత్తుకొని ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాజయ్య కాటమయ్య గుడి చుట్టూ ప్రదక్షణలు చేసి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన

గౌడ కమ్యూనిటీహాల్ ప్రహరీ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే నిధుల నుంచి గౌడ కమ్యూనిటీహాల్ కంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ.5 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఎంపీపీ రడపాక సుదర్శన్, జెడ్పీటీసీ సభ్యురాలు ఇల్లందుల బేబి శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, వైస్ ఎంపీపీ కనకయ్య పాల్గొన్నారు.

రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దు



ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ కృష్ణవేణి

చిల్పూరు: ధాన్యం కొనుగోళ్లలో రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురిచేయొద్దని, త్వరితగతిన ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీఓ కృష్ణవేణి అన్నారు. మండలంలోని నష్కల్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ఆదివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్లలో జాప్యం చేయొద్దని, నాణ్యతా ప్రమాణాలు పాటించి ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని నిర్వాహకులకు సూచించారు. ఆమె వెంట తహసీల్దార్ విమల, ఏపీఎం రమేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సెలూన్‌ను సందర్శించిన బీసీ కమిషన్ సభ్యుడు



జనగామ: సీఎం కేసీఆర్ అభిమాని కొత్తపల్లి అభినాష్ పట్టణంలోని తన సెలూన్‌లో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫ్లెక్సీతో ప్రచారం చేస్తున్నారని తెలుసుకుని బీసీ కమిషన్ సభ్యుడు కిషోర్ కుమార్ గౌడ్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులవృత్తులకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. గణేష్, యాదగిరి, వెంకటేష్, పాల్గొన్నారు.

వైభవంగా బీరప్ప పండుగ

బచ్చన్నపేట: మండలంలోని నారాయణపురంలో బీరప్ప పండుగను వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం ఉదయం బియ్యం సుంకు, మధ్యాహ్నం లింగాలను (జెల్దికి వెళ్లుట) తెచ్చుట కార్యక్రమాలను చేపట్టారు. లింగాలను కురుమ కులస్తులు బావిలో దాచితే వాటిని బీర్ల పూజార్లు వెతికి తీసుకువచ్చారు. లింగాలను తెచ్చేందుకు పూజారులు డోలు చప్పుళ్లతో విన్యాసాలు చేస్తూ ఇనుప చూలంతో కడుపులో అలుగు వేసుకుంటూ బావి వద్దకు వెళ్లారు. అనంతరం సరుగు వేసి బోనాలను చేశారు. నేడు (సోమవారం) బీరప్ప, కామరాతి కల్యాణం ఉంటుందని తెలిపారు. నర్సింహులు, కొమురయ్య, సత్తయ్య, మల్లయ్య, ధర్మేందర్, సిద్దులు, సాయి మల్లయ్య, బాలయ్య, రాములు, మల్లయ్య, కిష్టయ్య, బుచ్చి మల్లయ్య పాల్గొన్నారు.



బియ్యం సుంకు పడుతున్న పూజారి

దుర్గామాతకు ప్రత్యేక పూజలు

బచ్చన్నపేట: మండలంలోని లక్ష్మాపూర్, నారాయణపురం గ్రామాల్లో దుర్గామాత ఆలయంలో పలువురు నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. శనివారం రాత్రి దుర్గామాత అమ్మవార్లకు గ్రామస్తులు బోనాలను చేసి ఆలయం వద్దే ఉన్నారు. డుబ్బుల వారు అమ్మవారి కథాపురాణం చెప్పి దుర్గామాత కల్యాణాన్ని జరిపించారు. అలాగే ఆదివారం ఉదయం ఆలయం వద్ద జంతు బలులను ఇచ్చి వ్యవసాయ బావుల వద్దకు వన భోజనాలకు వెళ్లారు. గ్రామాల్లో ఎలాంటి అల్లర్లు జరగకుండా ఎస్సై నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు. సర్పంచ్‌లు నూకల నవ్యానర్సిరెడ్డి, మాసపేట రవీందర్‌రెడ్డి, రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డి, ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి, వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్‌రెడ్డి, మండల అధ్యక్షుడు బొడిగం చెంద్రారెడ్డి, నాయకులు అంజయ్య, కృష్ణంరాజు, సతీష్‌రెడ్డి, కనుకయ్య ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.



పూజ చేస్తున్న నాయకులు

పల్లెలను శుభ్రంగా ఉంచాలి

బచ్చన్నపేట: పల్లెలే దేశానికి పట్టుకొమ్మలని అలాంటి పల్లెల పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, అందుకు గ్రామస్తుల సహాయ, సహకారాలను కూడా తీసుకోవాలని అధికారులు అన్నారు. ఆదివారం ఈజీఎస్ ఏపీఎం కృష్ణ, ఈసీ జగదీష్, ఏపీఓ మురహరి, టెక్నికల్ అసిస్టెంట్లు, అధికారులు మండలంలోని గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటే క్రిమికీటకాలు తయారై వ్యాధులు వస్తాయన్నారు. అలాగే మురుగు నీటిలో ఈగలు, దోమలు వృద్ధి చెంది ఇబ్బందులు కలిగిస్తాయన్నారు. అందుకే ఆయా గ్రామాల అధికారులు, నాయకులు పారిశుద్ధ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.



పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న ఈసీ జగదీష్

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

తరిగొప్పుల: స్థానిక జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో 1996–97 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. తాము చదువుకున్న పాఠశాలలో విద్యార్థులందరూ కలుసుకుని అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆవుల శ్రీనివాస్, కమలయ్య, రమేష్, బ్రహ్మాచారి, కొయ్యడ శ్రీనివాస్, మాశెట్టి వేణుగోపాల్, జంగ వీరయ్య, సమ్మయ్య, మహాలక్ష్మి, కరుణాకర్, తలకొక్కుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ నిధికి రూ.50వేలు అందజేత

లింగాలఘణపురం: జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి మండలంలో నూతనంగా ఎన్నికైన ప్రెస్‌క్లబ్ సభ్యులకు జర్నలిస్టు సంక్షేమ నిధికి రూ.50వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను సన్మానించి మాట్లాడుతూ అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టుకు ప్రభుత్వపరంగా ఇళ్లస్థలాలు, డబుల్‌బెడ్రూం ఇళ్లు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. మార్కెట్ డైరెక్టర్ ఆంజనేయులు, ప్రెస్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

దేవరుప్పుల: నేడు(సోమవారం) తలపెట్టిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన సభలకు మంత్రి దయాకర్‌రావు రానున్నందున అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొని జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ పిలుపునిచ్చారు. పెద్దతండా, సింగరాజుపల్లి తుమ్మలగార్డెన్‌లో నిర్వహించే సమ్మేళనానికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సకాలంలో హాజరు కావాలని కోరారు.

పనుల్లో నాణ్యతా లోపం



జనగామ: జనగామ పట్టణం శ్రీనగర్ కాలనీలో పాత డ్రెయినేజీలను తొలగించి, కొత్తగా నిర్మిస్తున్న పనుల్లో నాణ్యత ఉండడం లేదని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. నాసిరకంగా నిర్మాణం చేయడంతో పాటు క్యూరింగ్ కూడా సరిగా చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పనుల సమయంలో మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ ఉండడం లేదని, ఇప్పటికైనా స్పందించి పనుల్లో నాణ్యత ఉండేలా చూడాలన్నారు.

రాజీవ్‌గాంధీకి ఘన నివాళి



జనగామ: పండ్లు పంపిణీ చేస్తున్న పొన్నాల వర్గీయులు



జనగామ: కొమ్మూరి క్యాంపు కార్యాలయంలో ..



పాలకుర్తి: నివాళులర్పిస్తున్న నాయకులు

జనగామ: టీపీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలో దివంగత మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు. రాజీవ్ గాంధీ దేశానికి అందించిన సేవలను నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఉడత రవి, పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాసంపల్లి లింగాజీ, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిర, నాయకులు సలేంద్రి శ్రీనివాస్, బడికే కృష్ణ స్వామి పాల్గొన్నారు

కొమ్మూరి కార్యాలయంలో..

మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఐటీ రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర కోఆర్డినేటర్ సుంకరి శ్రీనివాస్‌రెడ్డి, జె.సిద్దారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బనుక శివరాజ్ యాదవ్, నాయకులు ఉన్నారు.

బచ్చన్నపేట: రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ నాయకులు ఆర్ అండ్ బీ అతిథి గృహంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల అధ్యక్షుడు వంచ వెంకట్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రఘునాథపల్లి: కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో రాజీవ్‌గాంధీ వర్ధంతిని నిర్వహించారు. రాజీవ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మేకల నరేందర్, ఎంపీటీసీలు పేర్ని ఉషారవి, కృష్ణ పాల్గొన్నారు.

పాలకుర్తి: మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధికి ఎన్నో మార్గాలు చూపించారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ అన్నారు. రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. శ్రీనివాస్, పెంటయ్య, కుమార్, శ్రీనివాస్ ఉన్నారు.

రాజీవ్ సేవలు చిరస్మరణీయం

భారత ప్రధానిగా రాజీవ్ గాంధీ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ పులి గణేష్ గౌడ్ అన్నారు. మండలంలోని ఎల్లరాయని తొర్రూర్‌లో రాజీవ్ గాంధీ వర్ధంతి సభ పసులాది ఎల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.

కొడకండ్ల: మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతిని మండలకేంద్రంలో పట్టణ అధ్యక్షుడు మసురం రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రవీందర్, మహేందర్‌రెడ్డి, రాజు, భిక్షపతి, రాహుల్, రమేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



నర్మెటలో..

నర్మెట: మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్‌గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని మండలంలోని కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు ఆయనకు ఘననివాళులు అర్పించి దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మండలకేంద్రంతో పాటు ఆయాగ్రామాలలో చిత్రపటాలను ఏర్పాటుచేసి పూలమాలలు వేసి పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. లాలు, ఉప సర్పంచ్ బాల్‌సింగ్, మోహన్ ఉన్నారు.

రాజీవ్ గాంధీ పరిపాలన చారిత్రాత్మకం

దేవరుప్పుల: భారత దేశ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ పరిపాలన చారిత్రాత్మకంగా నిలిచిందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీటీసీ జాకీర్ హుస్సేన్, ఎల్లయ్య, సజ్జన్, మహ్మద్ షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.